# పిల్లి కూన

శ్రీ భాగవతుల శంకరశాస్త్రి



పలకలాంటి ఆకాశంలో నక్షత్రాలు అక్షరాల్లా నిశ్శబ్దంగా ఉన్నాయి నిద్రపోతున్న కుర్రాడి కీళ్లు మ్యావు అన్నాయి గుండె మ్యావు అన్నది కీచురాయి మ్యావు అన్నది పెద్దవాళ్ల గుర్రులు మ్యావు మ్యావు అన్నాయి కుర్రాడు కొంచెం కదిలేడు ఇంకా నిద్రపోతున్నాడు కలా కాక నిజంకాక మరేదో స్థితిలో కుర్రాడిముందు ఎల్లి కూన గెంతుతున్నది

మూణ్ణాల కిందట ఎక్కణ్ణించో ఓ ఎల్లివచ్చి అటక మీద అయిదు కూనలని పెట్టింది అటకకింద చల్దన్నం తింటున్నప్పుడు మీద కూనల మూలుగులు ఆవకాయ ఊటలా కుర్రాడినోరూరించేవి అటక ఆకాశం అంత ఎత్తుండేది

రెండు రోజుల తరవాత ఒక్కొక్క ఎల్లనీ నోట కరచుకొని అంతెత్తు అటకమీంచి చంగున గెంతి ఎల్లల నన్నింటినీ మరోచోటుకి తీసుకుపోయింది. ఏడిళ్ళు తిప్పుతుంది!

ఆవేళ చల్దన్నం కుర్రాడికి సాయించలేదు అప్పడం ముక్క నంచుకొందికి ఉన్నా కడి దిగలేదు ఎదో వెత్తి అయినట్టనిఎంచింది కానీ పెద్దవాళ భయంచేత కుర్రాడు కంచం వట్టిది చేశాడు

చల్దన్నం తిని బడికెళ్లత్తున్నప్పుడుకూడా కుర్రాడికేం తోచలేదు పలకపుల్ల విరిగిపోయినట్టో పెన్సిలు పారేసుకొన్నట్టో అనిఎంచింది బళ్ళో మేష్టరు ఎల్లి పాఠం చెప్పాడు పాఠంతోపాటు కథ చెప్పేడు ఎల్లలు గొల్లుమంటూ నవ్వేరు కుర్రాడు పాఠమే వినలేదు

కుర్రాడికీ ఎల్లి ఎల్లలకీ ఏదో తెంపలేని సంబంధం ఏర్పడ్డది సాయింత్రం ఇంటి కొచ్చేక గబగబా అటక దగ్గరకి వెళ్ళి బుర్ర పైకెత్తి చూశాడు బ్రహ్మరాక్షసి అటకకి బూజుగెడ్డాంలా ఉంది కుర్రాడు చెవులు నిక్కపెట్టి విన్నాడు ఎచప్పుడేనా వినబడుతుందేమో అని మెల్లిగా ఏదో మూలుగు వినబడ్డాది కుర్రాడు భయపడ్డాడు అది పిల్లి మూలుగే నిర్ధారణ చేసుకొన్నాడు

మేనత్త తప్పించి ఇంటిల్లిపాదీ ఎవరింటికో వెళ్ళేరు అత్త అటకెక్కి పాతావకాయ తీస్తున్నది కుర్రాడు గబగబా అటకదగ్గరికి వొచ్చేడు నల్లని మేనత్త అటకతో కలసిపోయి దుమ్మల గుండులాగ భయపెడుతూంది

సరిగ్గా ఆవేళకి మావ వచ్చేడు అత్త మావని చూడలేదు మావ ఎవిటని అడిగేడు కుర్రాడు మావా ఆటక మీద ఎలుగుబంటికాదూ అని ప్రశ్నించేడు అత్తయ్య గతుక్కుమంది

అదుగో ఎలుగుబంటి అన్నాడు మావయ్య

ఎదీ? కుర్రాడు అటకంతా చూశాడు నిచ్చెన ఎక్కి

మీ అత్తయ్య! అన్నాడు మావ

అత్తయ్య నవ్వుతూ మొగం దాగరంత చేసుకొంది అత్తయ్య మావయ్య మొగుడు పెళ్ళాలుకాదు అత్తయ్య మొగుడు అదేదో వూళ్ళో రెండేళ్ళాయి ఉన్నాడు మావయ్యకి యింకా పెళ్ళి కాలేదు

ఇంట్లో ఎవరూ లేరులే అన్నాడు మావ

ఏం అన్నది అత్త

ఇద్దరూ నవ్వుకొన్నారు కుర్రాడికేం అర్థం కాలేదు అటక సర్ది అత్త ఆవకాయ తీయడం మొదలెట్టింది మెల్లిగా ఓ మూలుగు వినబడ్డది అత్త కాలితో కెలికి ఎల్లి ఎల్ల అన్నది కుర్రాడికి కానీ దొరికినట్టనిపించి మొగం వికసించింది

దీన్ని మరిచిపోయింది కాబోలు

ఎమో

తీసి పారే

ఆవకాయ చేతులు

నే నెక్కుతాన త్తా

ఊ

కుర్రాడు అటకెక్కి ఎల్లిని తీసేడు చచ్చినట్టుంది పిల్లికూనతో మెల్లిగా అటక దిగేడు మావయ్య చేతిలో కాణీపెట్టి 'పోయి అడుక్కో' అన్నాడు

## దీనిభావమేమి తిరుమలేశ?

మన్మధుని పేరు 5 అక్షరాలు అందులో మొదటి అక్షరం తీసివేసిన మన్మధుడు 1 2 అక్షరాలు తీసివేసిన మన్మధుడు 1 2 3 అక్షరాలు తీసివేసిన మన్మధుడు ఆ పేరు తిరగవేసి చదివినా మన్మధుడే! ఆ పేరు చెప్పుకోండి ?

—కృష్ణ బరంపురం

కుర్రాడు ఛంగున ఎగిరి గెంతేడు ఎల్లిని తీసుకొని బయల్దేరేడు కాణీ పెట్టి మూడు జంతికలు కొన్నాడు ఎల్లికిపెట్టే కతికి కతికి వొదిలింది అత్తా మావా నట్టింట్లో గుస గుస లాడుకొంటున్నారు

ఎల్లికి పాలుపోయించాలి రోజూ పప్పూ అన్నం కలిపి పెట్టాలి ఎల్లి పెద్దదయి బలిసేక దాంచేత ఎన్నో చేయించాలి సర్కస్‌లోలాగ ఎన్నో చేయించాలి

కుర్రాడు ఎల్లికూనను తీసుకొని డాబామీదకి వెళ్ళేడు దాంచేత మొగ్గలు వేయించేడు రెండు కాళ్ళమీదనే డాబా అంతా నడిపించేడు కడుపుమీద ఎక్కించుకొన్నాడు ఎట్టగోడమీదనిలబెట్టి కిందికి గెంతింపించేడు చస్తనయ్యో అని ఎల్లి ఫీట్లన్నీ చేసింది ఫీటుకీ ఫీటుకీ మధ్య ఓ జంతి ముక్క మేత వేశాడు

సర్కస్ చాలా బాగా అయింది కుర్రాళ్ళందర్నీ చేరేసి ఇక గమ్మత్తుగా సర్కస్ చేయించాలి అవసరాన్నిబట్టి ఎల్లి ఎల్లే పులి అవుతుంది సింహ మవుతుంది ఏనుగవుతుంది గుర్రమవుతుంది కుర్రాడికోఫీటు జ్ఞాపకమొచ్చింది సింహంనోట్లో నోరు పెట్టాలి దవడలు రెండూ సాగతీసి నోట్లో వేలుపెట్టేడు పీనుగలాంటిఎల్లి దయ్యంలాగ బరికింది కుర్రాడికి చెడ్డ కోపమొచ్చి పందుంపుల్ల కొరడాతో ఎల్లిని తెగబాదేడు మూలుగుతూ ఏడ్చింది కూన

ఐపోయిందేదో అయిపోయిందని ఎల్లిని భుజాన వేసుకొని డాబా దిగేడు కుర్రాడు అమ్మమ్మ ఎదురుగుండా వచ్చింది వస్తూనే అదెందుకురా అని అడిగింది గోం బడుతూ అబ్బాయి బిక్కమొగం వేసేడు పారేసిరా! అంది కుర్రాడు మాట్లాడలేదు

అమ్మమ్మ అన్నయ్యచేత ఎల్లి నెక్కడో విసిరించేసింది అన్న ఎల్లిఎల్ల చెవులు పట్టుకొన్నాడు ఉరికంబం మీది శవంలా ఎల్లి ఊగింది కుర్రాడికి శవాన్ని ఎత్తుతుంటే వచ్చే ఏడుపు వచ్చింది లోలోపలే కుమిలి కుమిలి ఏడ్చేడు ఎల్లి బక్కుర్లు మంట పెడుతున్నాయి అవి మానకుండానే ఎల్లి వెళ్ళిపోయింది

కుర్రాడు వీధిలోకి వెళ్ళి వీధంతా గాలించేడు ఎల్లి ఎక్కడా కనిపించలేదు ఏ బండికిందపడ్డాదో ఏ కుక్కనోట పడ్డాదో ఏ కాలువలో పడ్డాదో కుర్రాడికి ఎక్కడలేని బెంగ పట్టుకొంది కాలుకాలిన ఎల్లిలాగ ఎల్లికోసం రోడ్డంతా గుండం తొక్కేడు కుర్రాడు

చీకటి జీమూతంలా కమ్మింది కుర్రాడు ఇల్లుచేరుకొన్నాడు తిండితిని పడుకున్నాడు ఎంతకీ నిద్రపట్టలేదు కళ్ళు విప్పితే ఎల్లిఎల్ల కళ్ళుమూస్తే ఎల్లిఎల్ల

పట్టక పట్టక నిద్ర పట్టింది కలలోకూడా ఎల్లిఎల్లే కనబడ్డది తన అరుపుతో జాలిగా ఏలుస్తున్నది వ్యక్తావ్యక్తస్థితిలో అన్నిచప్పుళ్ళు కుర్రాడికి ఎల్లికూన మూలుగుల్లాగే వినిపిస్తున్నాయి అరుపులన్నీ కుర్రాడినితట్టి లేపాయి

కుర్రాడు కళ్ళు నులుపుకొని నించున్నాడు తనపక్క అత్తయ్య ఏనుగలాగ పడుక్కుంది చీకటి బూజుపట్లలాగ వేళ్లాడుతూంది రోడ్డుమీద ఎల్లిఎల్ల ఉంటుంది తప్పదు తెచ్చుకోవాలి డాబాకి మెట్లు లేనట్టనిపించింది కుర్రాడి కళ్ళకి బందతగిలించినట్టయింది

కళ్ళంట నీళ్ళుపెట్టుకొని కుర్రాడు సాంబ్రాణి పొగలాగ కూలబడ్డాడు వాడి ఏడుపుకూడా ఎల్లికూన మూలుగులాగే ఉంది అత్త కళ్ళిప్పి ఏం పడుకో అని తన దగ్గరకితీసుకొని శాలువ కప్పింది తను అత్తయ్యనంటిపెట్టుకొని ఎల్లి ఎల్లలాగ వెచ్చగా ముడుచుకు పడుకొన్నాడు

---


## ఇంద్రజాల మహేంద్రజాలం

ఈ గ్రంథంలో యోగదృష్టి యంత్రములు గారడి హస్తలాఘవం పేక తమాషాలు మనుష్యుని మాయం చేయుట మామిడిచెట్టు పుట్టించుట జీవసమాధి శరీరం లేనితల మాట్లాడుట గాలిలో మనుష్యుని నిల్పుట మొ॥ వినోద విద్యలున్నవి దీనిచే మేజిక్ చేయగలరు

వెల రూ 4 **Fortune Fruit Talisman Rs 10**

## చమత్కారగణితం (అపూర్వము)

ఇందు విచిత్ర వినోద మనోగణితములు చిక్కుప్రశ్నలు యుక్తి లెక్కలు తమాషా లెక్కలు గలవు దీనిని చదివిన తెలివి గలుగును వెల రు 1 వి పి చార్జీ 9 అ వి పి గ పంపము డబ్బు ముందుపంపండి పోస్టుచార్జీ మేమే భరించి పంపుదుము

ఎ ఆర్ జనార్దనం నాయుడు ఒంగోలు

అని వ్రాసేది